05ATP28_05ATP28.qxd 28-03-2025 PM 11:46 Page 1



### తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తెదేపా కుటుంబ సభ్యులుకు పిలుపునిచ్చిన మండల కన్వీనర్ రాజశేఖర్.

నల్లచెరువు మార్చి 28, ప్రభాతవార్త మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్ పత్రిక ప్రకటన తెలిపారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నల్లచెరువు బస్టాండ్ కూడలి నందు ఉదయం 8. గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని తెదేపా మండల కన్వీనర్ తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు


రాజశేఖర్

## సీతారాముల గుడి నిర్మాణం కొరకు విరాళం


విరాళాలు అందజేస్తున్న బిమి శెట్టి ఈశ్వరయ్య భాగ్యలక్ష్మి.

నల్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త.

నల్లచెరువు మండల కేంద్రం లోని నూతనగా నిర్మించబ డుతున్న అధునాతన రూపు రేఖలతో నిర్మించ బడుతున్న సీతారాముల గుడి దేవస్థానం నకు నల్లచెరువు మండలానికి చెందిన బి మీ శెట్టి కుటుంబ సభ్యులు. ప్రస్తుత కంబదూరు తాసిల్దారుగా విధులు నిర్వహి స్తున్న భీమిశెట్టి ఈశ్వరయ్య, భాగ్యలక్ష్మి దంపతులు. 50, వేల రూపాయలు గుడి నిర్మాణ కొరకు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు . అదేవిధంగా కీర్తిశేషులు బండారు ప్రసాదని టీచర్. ఏ.పీ.ఎస్ ఆర్టీసీ రిటైర్డ్.. సీనియర్ మెకానిక్. రఘునాథ్ వీరి కుమారుడు. బండారు సందీప్ కృష్ణ. అపర్ణ, దంపతులు సీతారాముల గుడికి 50 వేల రూపాయలు ఆల య కమిటీ సభ్యులకు. అందజేశారు గ్రామ ప్రజలు సీతారాముల భక్తాదులు ఎవరైనా విరాళాలు అందజేసి గుడి నిర్మాణం పనులు పూర్తి పూర్తిగా అవుతాయని ఆలకమి టీ సభ్యులు తెలిపారు. నరసింహారెడ్డి, పడమూరి నగేష్, వేమయ్య, కేసి వెంకటనారాయణ, పాల్గొన్నారు

## కరెంటు వైర్లు వద్దచెట్లు కొమ్మలు తొలగించడంలో మరిచిన విద్యుత్ అధికారులు

నంబులపూలకుంట, మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కరెంటు వైర్లకి వేపుగా చెట్టు పెరగడం వలన వేసవి కాలంలో బలమైన గాలులు వీచే సమయం అలాంటప్పుడు ఈ గాలులకి చెట్లు కొమ్మలు విరగడం లేదా విద్యుత్ తీగ తాకిడికి విద్యుత్ వైర్ల వలన ప్రమాదాలు జరగవచ్చు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద మండల ప్రజలు రెవిన్యూ సమస్యల మీద ఎక్కువగా రావడం జరుగుతుంది. అలాంటప్పుడు ఈ విద్యుత్తు వైర్ల వలన ప్రమాదాలు జరగవచ్చు. అలాంటప్పుడు చెట్లకు కొమ్మలను తొలగించడం విద్యుత్ అధికారులు మరిచారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఎమ్మార్వో కార్యాలయం వద్ద చెట్టు కొమ్ములు తొలగించి ప్రజలకు ప్రమాదం జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 50శాతం వడ్డీ రాయితీతో పన్ను చల్లించడానికి మూడు రోజులే గడువు

### -నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బాలస్వామి విజ్ఞప్తి

అనంతపురం మార్చి28 ప్రభాతవార్త

దీర్ఘకాలిక గృహ, వాణిజ్య సముదాయాల పన్ను చెల్లించనివారికి వడ్డీలో 50శాతం రాయితీ కల్పిస్తూ అవకాశం కల్పించిందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బి.బాలస్వామి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం కల్పించిన గడువు నేటి నుంచి మూడు రోజులు మాత్రమే వుందని (ఈ నెల 31 అర్ధరాత్రి వరకు), కావున బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లించి, వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకుని నగర ప్రజలు నగరాభివృద్ధికి సహకరించాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ఈ సచివాలయాల్లో 17 (పాతవూరు), 54 (రామ్‌నగర్), 52 (శ్రీనగర్‌కాలనీ), 64(రెండవరోడ్డు) పన్ను చెల్లించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నాడు. సెలవు దినంతో పాటు పండుగ రోజు కూడా ఈ కౌంటర్లు పనిచేస్తాయన్నారు. ఇప్పటికే ఈ అవకాశాన్ని నగరవాసులు పెద్ద ఎత్తున వచ్చి పన్నులు చెల్లించి సద్వినియోగం చేసుకుంటున్నారని, గడువు తక్కువగా వున్నందున విద్యావంతులు, మేధావులు, సీనియర్ సిటిజన్లు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు వారి పరిసర ప్రాంతాల్లో చైతన్యం కల్పించి పన్నులు చెల్లించడానికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.


కమిషనర్ బాలస్వామి (ఫైల్‌ఫోటో)

## భయం గుప్పెట్లో విద్యాబోధన

నంబులపూలకుంట, మార్చి 28 ప్రభాతవార్త

మండల పరిధి వంకమద్ది ప్రాథమిక పాఠశాల ఇద్దరు ఉపాధ్యాయులు 21 మంది విద్యార్థులు ఉన్నారు. గత పది సంవత్సరాల నుండి స్కూలుపై భాగం నుండి పెచ్చులు ఊడుతున్నాయి. స్కూల్ బిల్డింగు పూర్తిగా దెబ్బతిన్నది విద్య బోధన సమయంలో పెచ్చులు ఎక్కువ రాలుతూ ఉంటే భయం గుప్పెట్లో ఉపాధ్యాయుని బోధన విద్యార్థుల అభ్యసన జరుగుతుం ది. ఎక్కువగా పెచ్చులు రాలుతున్న సమయంలో బయటికి రావాల్సిందే. ఈ విషయం మీద ప్రతి సర్వ సమావేశంలో అధికారులకు నాయకులకు తెలియజేయడం జరిగింది. కానీ ఇంతవరకు పరిష్కారం మార్గం చూపడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా పరిష్కార మార్గం చూపాలని గ్రామ ప్రజలు విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బచ్చన్‌ప్లే స్కూల్‌లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో



ఉగాది,రంజాన్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

బచ్చన్ ప్లే స్కూల్, రామ్ నగర్, అనంతపురంలో ఉగాది, రంజాన్ పూర్వోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడి తయారీని చూపిస్తూ, ఆ ఆరు రుచుల (తీపి, చేదు, కారం, పులుపు, ఉప్పు, వగరు) దార్శనికతను వివరించారు. అదేవిధంగా, రమజాన్ మాసంలో ఉపవాసం, ప్రార్థన, దానధర్మాల ప్రాముఖ్యతపై వివరాలు అందించి, పిల్లల్లో ఆధ్యాత్మిక విలువలు, కృతజ్ఞత భావన, సహానుభూతిని నడిపించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో సాంస్కృతిక పరస్పర గౌరవం పెరిగి, వివిధ సంప్రదాయాలు, ఉత్సవాల పట్ల ఆసక్తి, గౌరవం అభివృద్ధి చెందాయని ఆశిస్తున్నారు.

## విద్యుత్ బిల్లులు తగ్గించి స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి-సిపిఎం

అనంతపురం మార్చి 28 ప్రభాతవార్త


విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట అందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ బిల్లులు తగ్గించి, స్మార్ మీటర్లు రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట గురువారంధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వి.రాం భూపాల్, జిల్లా కార్య దర్శి ఓ.నల్లప్పలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు ప్రజలపై ఎలాంటి భారం మోపమని చెప్పి ప్రస్తుతం ఆదాని, షిరిడీసాయి కంపెనీలకే స్మార్ట్‌మీటర్లు ముమ్మరంగా ఏర్పాట్లు చేయడం చూస్తే కార్పొరేటర్ వ్యవస్థలతో కుమ్మక్కై ప్రజలపై భారం మోపడమేనన్నారు. అదేవిధంగా సెకీతో చేసుకున్న ఒప్పందం వందల కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చి రాష్ట్రంలో ఈ ప్రక్రియకు నాంది పలికారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలపై భారం వేయకుండా సెకీ ఒప్పందాలు, స్మార్ట్‌మీటర్లు పెంచిన విదు య్త్ బిల్లులు ఉపసంహరించుకోకుంటే సిపిఎం పార్టీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్ర, బాలరంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సావిత్రమ్మ, కృష్ణమూర్తి, వెంకటనారాయణ, తరిమెల నాగరాజు,పరమేష్, నగర కార్యదర్శి రామిరెడ్డి, సభ్యులు ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, వెంకటేష్, ఇస్మాయిల్, పోతులయ్య, విరూపాక్షి, డేవిడ్, శంకర్, చంద్రిక,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్వాసితులకు ప్రస్తుత ధరల మేరకే పరిహారం చెల్లించాలి

### -ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

అనంతపురం మార్చి28 ప్రభాతవార్త



రోడ్డు నిర్వాసితులతో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

జిల్లాలోని తాడిపత్రి మండల పరిధిలో యర్రగుంటపల్లి, ఇతర గ్రామాల రైతుల ఆధ్వర్యంలో 544డి రోడ్డు నిర్వాసితులకు ప్రస్తుత ధరల మేరకే పరిహారం చెల్లించాలని ఎపి రైతు సంఘం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖరరెడ్డిలు మాట్లాడుతూ 544డి రోడ్డు విస్తరణలో భాగంగా 2018లో అధికారులు సర్వే చేసి ఇళ్లు పోతాయని, రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించి నష్టపరిహారం కింద రెట్టింపు ధర చెల్లిస్తామన్నారన్నారు. అదేవిధంగా పట్టాభూమికి, అసైన్డ్ భూమికి ఒకే పరిహారం చెల్లిస్తామని చెప్పి ప్రస్తుతం రెండు రెట్లు మాత్రమే ఇస్తామనడం మోసపూరిత చర్యగా వారు అభివర్ణించారు. అయితే ఈనె 27న, కొంతమందికి 2018 మార్కెట్ విలువ మేరకు పరిహారం చెలి ంచారని, ఈ జాబితా కూడా ఎవరికీ తెలియకుండా మోసం చేశారని, ప్రస్తుత మార్కెట్ విలువ మేరకు బాధితులందరికీ పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, కలెక్టర్ స్పందిస్తూ పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు న్యాయం చేస్తామని బాధితులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరూపాక్షి, బి.హెచ్.రాయుడు, బాధితులు రంగారావు, గాంధీ, శివశంకర్,శ్రీనాథ్, నారాయణస్వామి, కాశింపీరా, నవీన్, బ్రహ్మయ్య, సురేంరద, శ్రీరాములు, లక్ష్మినారాయణ, జయమ్మ, పుష్పావతి, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### - అనంతను సన్మానించిన వాలెంటరీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రవితేజ

అనంతపురం సిటీ, మార్చి 28 ప్రభాతవార్త


అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న రవితేజ

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్‌సిపి వాలెంటరీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చీమకుర్తి రవితేజ శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి సన్మానించారు. వైసిపిలో రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా ఆయన అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత మాట్లాడుతూ.. కూటమి పాలనలో 10 నెలల కాలంలోనే అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రజల పక్షాన కూటమి హామీలను అమలు చేసే దిశగా పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు మండమేరు నరసింహులు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మారుతినాయుడు, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## స్నాతకోత్సవానికి ఏర్పాట్లను పూర్తి చేయండి

### - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మార్చి 28 ప్రభాతవార్త


మాట్లాడుతున్న జెఎన్టఇయుఏ విసి సుదర్శన్‌రావు

జెఎన్‌టియుఏ 14వ వార్షికోత్సవానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం విసి సుదర్శన్‌రావు 14వ స్నాతకోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవ నిర్వహణకు కావాల్సిన విధి విధానాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా కమిటీలను పూర్తి చేసి స్నాతకోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను, జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అదే విధంగా రాష్ట్ర గవర్నర్ అనుమతి కోరాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, విసిఓఎస్‌డి దేవన్నతోపాటు, యూనివర్సిటీ డైరెక్టర్లు, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## గనుల బాధిత గ్రామాలకు చేరని డీఎంఎఫ్ నిధులు

### - మైనింగ్ రాయల్టీ ఫండ్ దుర్వినియోగంపై ఎస్ఆర్ హీరేమఠ్ ఆరోపణ

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త; ఏ ఉద్దేశ్యం కొరకు డీఎంఎఫ్ నిధులు ఖర్చు పెట్టాలో ఆ కార్యాన్ని జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘన చేస్తున్నారని జన సంగ్రామ పరిషత్ నాయకుడు ఎస్.ఆర్.హీరేమఠ్ ఆరోపించారు. నగరంలో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన బళ్లారి జిల్లాలో ఇనుప ఖనిజం మైనింగ్ తవ్వకాలతో వచ్చే డీఎంఎఫ్, కేఎంఈఆర్‌సీ నిధులను గనుల బాధిత గ్రామాలకు వినియోగించకుండా ఆ గ్రామాల ప్రజలను వంచనకు గురి చేశారని తెలిపారు. సుమారు 145కు పైగా గనుల బాధిత గ్రామాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపించిన ఆయన ఈ గ్రామాల్లో ప్రజలకు రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, ఆరోగ్యం, పరిసర స్వచ్ఛత, నైర్మల్యీకరణ రంగాల్లో డీఎంఎఫ్ నిధులు వినియోగించి ఆ మేరకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నదని, సుప్రీంకోర్టు కూడా ఈ మేరకు తీర్పునిచ్చిందని, అయితే మన ప్రభుత్వం పాలకులు ఇవేమి పట్టించుకోకుండా డీఎంఎఫ్ నిధులను, కేఎంఈఆర్‌సీ నిధులను, ఇతర చోట్ల ఖర్చు పెడుతుండడం ఎంతవరకు సమంజసమని దుయ్యబట్టారు. బళ్లారి నగరానికి తాగునీటి యోజనకు రూ.250 కోట్లు, ఆసుపత్రి నిర్మాణానికి రూ.100 కోట్లు డీఎంఎఫ్ నిధులు ఖర్చు చేస్తుండడం ఆందోళనకరమని చెప్పారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం కేఎంఈఆర్‌సీ, డీఎంఎఫ్ నిధులను గనుల తవ్వకాలతో హానికి గురైన ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి రాయల్టీ నిధులను వినియోగించాల్సి ఉంది. అయితే ఇష్టానుసారం ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు వినియోగిస్తున్నారని విమర్శిస్తున్నారు. దీనిపై కేఎంఈఆర్‌సీ చీఫ్, న్యాయమూర్తి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. బళ్లారి, హొస్పేట నగరాలతోపాటు ఇనుప ఖనిజం రవాణాతో జరిగే అనేక రోడ్లు పాడైపోవడం జరిగిందని, రోడ్లను బాగు చేసే కార్యానికి కూడా ఈ నిధులు వినియోగించకపోవడం విడ్డూరంగా ఉన్నదని తెలిపారు. అయితే ముందుగా గనుల బాధిత గ్రామాల ప్రాంతాలకు హెచ్చు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉన్నదని డిమాండ్ చేశారు. మైనింగ్ చేస్తున్న ఇక్కడి కంపెనీల నుంచి వసూలు చేస్తున్న రూ.30 వేల కోట్ల నిధులను జరిమానా, పన్ను రూపంలో వసూలు చేస్తున్నారని, మైనింగ్ హానికి గురైన ప్రాంతాలకు మొదట ఆ నిధులు వినియోగించాల్సి ఉన్నదని, అదంతా వదిలి బళ్లారి, విజయనగర, చిత్రదుర్గలాంటి నగరాలకు వినియోగించాల్సిన అవసరం లేదని హీరేమఠ్ హెచ్చరించారు. దీనిపై తదుపరి పోరాటం చేపడతామని ఆయన తెలిపారు. పత్రికాగోష్టిలో చాగనూరు మల్లికార్జునరెడ్డి, కర్ణాటక రాష్ట్ర రైతుసంఘం హాసిరుసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమెరాలను అందచేసిన అర్జాస్ స్టీల్ పరిశ్రమ

అనంతపురం కలెక్టరేట్, మార్చి 28 ప్రభాతవార్త

జిల్లా పోలీసుశాఖ డ్రోన్ వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రతీ రెండు పోలీస్‌స్టేషన్లకు ఒక డ్రోన్ కెమెరా ప్రకారం కేటాయించి నిఘా పటిష్టం చేశారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా తాడిపత్రి అర్జాస్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 18.17 లక్షల రూపాయల విలువ చేసే 10 డ్రోన్ కెమెరాలు జిల్లా ఎస్పి పి.జగదీష్‌కు అందచేశారు. దీంతో జిల్లా ఎస్పి యాజమాన్యాన్ని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. డ్రోన్ కెమెరాల ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా వుండే జంక్షన్లు పర్యవేక్షించడం, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, అమ్మాయిలను ఈవ్‌టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలను ఎవరైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పి పేర్కొన్నారు. అంతేకాకుండా హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై నిఘా వుంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగా ఉపయోగ పడతాయన్నారు. ఇదివరకే జిల్లా పోలీసు శాఖకు వితరణగా సామాజిక బాధ్యతలో భాగంగా 10 లక్షల విలువ చేసే 6 డ్రోన్ కెమెరా లను అందజేసిన జిందాల్ స్టీల్ కంపెనీ యాజమాన్యాన్ని, 3.10 లక్షల విలువ చేసే 2 డ్రోన్ కెమెరా లను అందచేసిన సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్ సేవలను ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గుర్తు చేసుకుంటూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అర్జాస్ స్టీల్ పరిశ్రమ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ హెడ్ ఎం.నరేందర్, ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్.వెంకటేష్, సైబర్ విభాగం సిఐ షేక్‌జాకీర్, తదితరులు పాల్గొన్నారు.


అర్జాస్ స్టీల్ పరిశ్రమ యాజ మాన్యాన్ని సన్మానిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

## ఎమ్మెల్యే జె.సి చొరవతో శరవేగంగా రోడ్డు నిర్మాణం పనులు

### - బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న ఆలూరుకోన

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చొరవతో తాడిపత్రి మండలంలోని ఆలూరు నుండి ఆలూరుకోన దేవస్థానం వరకు 4.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రహదారి గతంలో పూర్తిగా దెబ్బ తినడంతో స్వామివారి దర్శనానికి వచ్చే వాహనదారులకు పెద్ద సమస్యగా వుండేది. ఈ సమస్యను ఎమ్మెల్యే జె.సి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆయన స్పందించి రహదారి నిర్మాణానికి అధికారులను ఆదేశించారు. దీంతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. వచ్చే నెల 6వతేదీ నుండి ఆలూరుకోనలో జరిగే శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలూరుకోనను సుందరంగా తీర్చిదిద్దను న్నారు. రహదారి సమస్య పరిష్కారం కావడంతో ఆలూరు గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


కోన దేవస్థానం వద్ద సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం


వేసిన రోడ్డుకు నీరు పడుతున్న దృశ్యం

## రైతులకు శిక్షణా కార్యక్రమం

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త


: రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అగ్రో 2024-25లో భాగంగా స్థానిక వనరుల కలయికపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన 200 మంది రైతులకు ప్రాజెక్టు అమలు, కార్బన్ క్రెడిట్స్, పర్యవేక్షణ, ఒప్పందా లు, విస్తరణ ప్రయోజనాలు తదితర వాటికి శిక్షణల గురించి తెలియచేశారు. గ్రామాలకు కార్పోరేట్ మద్దతు లభించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఇంకా చాలా మంది రైతులకు ఈ రకమైన కార్యక్రమాల అవసరం వుందని అభిప్రా యపడ్డారు. సేవ్‌ట్రీస్ రూరల్ హెడ్ మహీధర్‌రెడ్డి, బోటని అధ్యాపకురాలు సుశీల సమావేశంలో పాల్గొన్నారు. హ్యాండ్స్ సిఇఒ ఎం.నారా యణస్వామి డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలను వినియోగించు కోవడం, అడవి జంతువుల దాడులను నివారించడానికి బయోఫెన్సింగ్ పద్ధతిని ఆచరించడంపై ప్రాముఖ్యత గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారులు, సేవ్‌ట్రీస్ రూరల్ హెడ్ మహీధర్‌రెడ్డి, రీజినల్ మేనేజ ర్ మనోహర్, ప్రోగ్రాం మేనేజర్ పీరావలి, హాండ్స్ సిఇఒ ఎం.నారా యణస్వా మి పిఒలు శివ, సురేష్, భాగ్యలత, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా భోజన సౌకర్యం ఏర్పాటు



రెస్టారెంట్‌లో భోజనం చేస్తున్న ముస్లింలు


రెస్టారెంట్ నిర్వాహకుడు అశోక్‌కుమార్

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తాడిపత్రిలో ముస్లిం సోదరులకు సాయంత్రం రోజా అయిన తరువాత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసి హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా తాడిపత్రికి చెందిన అశోక్‌కుమార్, అతని స్నేహితులు నిలుస్తున్నారు. తాడిపత్రి పట్టంలోని యల్లనూరు రోడ్డులో ఘుమఘుమలు రెస్టారెంట్ నిర్వహిస్తూ రంజాన్ మాసంలో రోజా వుంటున్న ముస్లిం సోదరులకు భోజన సౌకర్యాన్ని నెల మొత్తం అందిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం రోజా అయిన తరువాత ఐదు మంది ముస్లిం సోదరులకు భోజనం అందిస్తున్నామని ఈ అవకాశాన్ని మరింత మంది ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అశోక్‌కుమార్ తెలిపారు.

## ప్రెస్ ఫోటో గ్రాఫర్ పురుషోత్తం అంద్యాళ్‌కు డి.సి. ప్రశాంత్‌కుమార్‌చే సన్మానం

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త; బళ్లారి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్థానిక పత్రి కాభవన్‌లో గురువారంనాడు ప్రపంచ రంగస్థల దినోత్సవం ఆచరణ జరిగింది. జిల్లాలో సీనియర్ పత్రికా ఛాయాగ్రాహకుడు, రంగస్థల కళాకారుడు పురుషోత్తం అంద్యాళ్‌ను పాత్రికేయ మిత్రుల సమక్షంలో సన్మాన కార్యక్రమం జరిగింది. సత్కరించే కార్యక్రమానికి జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పురుషోత్తం అంద్యాళ్‌కు శాలువా కప్పి పూలమాల వేసిన డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రా మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన పాత్రికేయ మిత్రుల్లో కళాకారులుగా ఉండడం అభినందనీయమని చెప్పారు. దిననిత్యం వార్తా సేకరణలో తలమునకలై విధులు నిర్వహించే జర్నలిస్టులు కళల పట్ల కూడా ఆసక్తి పెంచుకుని కళారంగంలో రాణిస్తుండడం సంతోషకరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫోటో జర్నలిస్టుగా మాత్రమే పురుషోత్తంను చూశాను, ఆయన ప్రముఖ నాటక కళాకారుడని ఇప్పుడే తెలిసింది. జర్నలిస్టుల సంఘంచే జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరై పురుషోత్తంను నా చేతులమీదుగా సన్మానం చేస్తుండడం ఆనందంగా ఉన్నదన్నారు. జర్నలిస్టులు పాత్రికేయ వృత్తిలో ఉంటూ సాంస్కృతికరంగాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఒత్తిడి నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. బళ్లారిలో పత్రిక, మీడియా జర్నలిస్టుల సహకారం జిల్లా యంత్రాంగానికి ఎంతగానో సహకారం ఉన్నదని ఎన్నికల సందర్భంలో, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో జిల్లా జర్నలిస్టులు జిల్లా యంత్రాంగంతో సహకారం అందిస్తుండడం అభినందనీయమని చెప్పారు. ప్రభుత్వ యోజనలు ప్రజల వద్దకు చేర్చేందుకు జర్నలిస్టుల కృషి అమోఘమని, జిల్లా అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర అంతే అవసరమని చెప్పారు. సన్మానం స్వీకరించిన పురుషోత్తం అంద్యాళ్ మాట్లాడుతూ జిల్లాధికారిచే సన్మానం స్వీకరిస్తున్న తాను తనకు ఎన్నో అవార్డులు తీసుకున ్నంత సంబరంగా ఉన్నదన్నారు. బళ్లారి పాత్రికేయుల్లో పలువురు కళాకారులుగా ఉన్నారని, వారితో ఇంతకముందు వీర అభిమన్యకాళగ, ధనకాయువవరదొడ్డాట అనే నాటకాలను జర్నలిస్టులు ప్రదర్శించారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తమతోపాటు పాత్రికేయమిత్రులు పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కర్ణాటక జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమితి సభ్యుడు ఎన్.వీరభద్రగౌడ మాట్లాడుతూ అందరి సహకారం నుంచే ముందుముందు సంఘంచే ఉత్తమ కార్యకలాపాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వార్తా సమాచార శాఖ ఎఫ్‌డీసీ గురురాజ్, విశ్రాంత వార్తాధికారి చోరనూరు కొట్రప్ప, సీనియర్ జర్నలిస్టు ఎం.అహిరాజ్ తదితర మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని హెచ్ఎం మహేంద్రకుమార్ నిర్వహించగా, అతిథులకు జర్నలిస్ట్ వెంకోబి స్వాగతం పలికారు.


ప్రెస్ ఫోటో గ్రాఫర్, రంగస్థల కళాకారుడు పురుషోత్తం అంద్యాళ్‌ను సనానం చేస్తున్న డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## రేషన్‌కార్డుదారులకు ఈకెవైసి గడువును పొడిగించాలి

### -బిజెపి మండల అధ్యక్షులు వద్ది రాజశేఖర్

యాడికి, మార్చి 28 ప్రభాతవార్త


వద్ది రాజశేఖర్

యాడికి మండల వ్యాప్తంగా రేషన్‌కార్డుదారులు ఈకెవైసి చేయించు కోవడానికి నెలరోజుల పాటు గడువును పొడిగించాలని కోరుతూ శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లా, మండల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ రేషన్‌కార్డులో ఈకెవైసి కాని వారికి ఈ నెల 30వతేదీ వరకు మాత్రమే గడువు వుండడంతో పిల్లలు, పరీక్ష రాస్తున్న విద్యార్థులు ఇతర సుదూర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు, ముఖ్యంగా ఉపాధి నిమిత్తం దూర ప్రాంతాల్లో వుంటున్న వలస కూలీలు, వేరే ప్రాంతాల్లో వున్న వారికి ఈకెవైసి చేయించుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా, మండల అధికారాలు రేషన్‌కార్డుదారుల సంక్షేమం దృష్ట్యా రేషన్ కార్డుదారులు ఈకెవైసి చేయించుకోవడానికి మరో నెల రోజులు గడువు పెంచాలని ఆయన కోరారు.

## తేదేపా ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

అమడగూరు, మార్చి 27 ప్రభాతవార్త


టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి

అమడగూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిల ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ వేడుకలకు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు, మాజీ జెడ్పిటిసిలు ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, డీలర్లు, మాజీ డీలర్లు, కాంట్రాక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బూత్ కన్వీనర్లు, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పిలుపునిచ్చారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త


చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా 6 మందికి మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా 6 మందికి మంజూరైన 7,71,279 రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందచేశారు.

## విద్యుత్ ట్రూఅప్, సర్దుబాటు చార్జీలు రద్దుచేసి స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలి

**-తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ధర్నా**

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

విద్యుత్ ట్రూఅప్, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ శుక్రవారం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది నెలల్లోనే రెండుసార్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు సర్దుబాటు చార్జీలను తీవ్రంగా విమర్శించిన తెలుగుదేశం, జనసేన నేతలు అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి మరోసారి సర్దుబాటు చార్జీల భారం వేయడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నట్లు తెలుస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల్లో వేలకోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాన్ని అమలు చేసిందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. అదాని కంపెనీ ప్రయోజనాల కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందాలు రాష్ట్ర ప్రజలపై నిరంతర విద్యుత్ భారాలు వేసేలా ఉన్నాయని విమర్శించారు. సెకి ఒప్పందాన్ని రద్దుచేసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగారులు ఉండగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఒకవైపు ట్రూఆప్ చార్జీలు, మరోవైపు స్మార్ట్ మీటర్ల అదనపు భారం ప్రజలపై వేయడాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఆర్ఎస్ డీటీ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు, నాయకులు బి.రవి కుమార్, బి.వెంకటేశులు, జి.శీనప్ప, బి.సుంకన్న, రామాంజినేయులు, కె.సిద్దప్ప, బి.మురళి, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ డీటీ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## దొంగలు ప్రయాణిస్తున్న బొలేరో వాహనం కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**-ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న ఉరవకొండ, వజ్రకరూరు పోలీసులు**

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



పోలీసులు విడుదల చేసిన దొంగలు వినియోగిస్తున్న బొలేరో వాహనం

దోపిడి దొంగలు ప్రయాణిస్తున్న బొలేరో లగేజీ వాహనం కేఏ21 ఎ 2745 ఎక్కడైనా ఎవరికైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఉరవకొండ, వజ్రకరూరు పోలీసులు కోరుతున్నారు. గురువారం తెల్లవారుజామున దోపిడి దొంగలు ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలోగల హెచ్‌పీ పెట్రోల్ బంకు, వజ్రకరూరు మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో దోపిడి చేయడానికి బొలేరో లగేజీ వాహనంలోనే వచ్చారని చెప్పారు. బొలేరో లగేజీవాహనం ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, గుంతకల్లు, పామిడి, గుత్తి, అనంతపురం ప్రాంతాల్లోతిరుగుతున్నట్లు తెలుస్తోందని చెబుతున్నారు. ఎవరికైనా వాహనం కనిపిస్తే గుంతకల్లు డీఎస్పీ మొబైల్ నంబర్ 94407 96828, ఉరవకొండ రూరల్ సీఐ మొబైల్ నంబర్ 94407 96856, ఉరవకొండ యుపీఎస్ సీఐ మొబైల్ నంబర్ 94901 08514, ఎస్ఐ మొబైల్ నంబర్ 94407 40876, వజ్రకరూరు ఎస్ఐ మొబైల్ నంబర్ 94409 01867కు సమాచారం తెలియజేయాలని కోరుతున్నారు.

## మేదర కులవృత్తి పనిముట్లు పంపిణీ

గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త



పనిముట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం కింద గోరంట్లలోని మేదర కుల వృత్తిదారులకు శుక్రవారం పనిముట్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ యువజన పథకం ద్వారా 18 కులవృత్తుల వారికి చేయూతనివ్వడానికి వారు ఆర్థికంగా బలపడడానికి దోహదపడుతోంది. విశ్వకర్మ యోజన పథకం కింద వారికి పనిముట్లు, ఆర్థిక చేయూత ఇవ్వడానికి బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని, ఇందులో భారతీయ జనతాపార్టీ శ్రీసత్యసాయిజిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ నాయకత్వంలో గోరంట్ల మండలంలోని మేదర కులస్తులకు చేతి వృత్తి ద్వారా పనిచేసుకుంటున్న లబ్ధిదారులు మేదర వెంకటలక్ష్మికి కేంద్ర ప్రభుత్వం పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, బజంత్రీ శంకర, వెంకటాచలం, బాలకృష్ణ, కాచర్ల హరీష్, షబ్బీర్, లక్ష్మీనరసు, తదితరులు పాల్గొన్నారు.

## మందలపల్లి మానసిక దివ్యాంగులకు జిఎం సురేష్ ఉగాది కానుకలు

గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త



నూతన దుస్తులు, నిత్యావసరసరుకులు అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలం మందలపల్లి గ్రామంలోని హరిజనవాడలో వున్న మానసిక దివ్యాంగులైన అంజనమ్మ, నరసింహులు, నరేష్‌లకు సినీ నిర్మాత, పారిశ్రామికవేత్త జిఎం సురేష్ ఉగాది కానుకగా నిత్యవసరసరుకులతో పాటు నూతన వస్త్రాలను వారికి అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జగదీష్ చేతుల మీదుగా వారికి కానుకలు అందచేశారు.

## కూరగాయల వారపు సంత వేలం ఏప్రిల్ 3 వాయిదా

**గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త :** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని కూరగాయల వారపు సంత వేలంపాట ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసినట్లు ఇఒ సుబ్రహ్మణ్యం తెలిపారు. కూరగాయల సంతతో పాటు పంచాయతీ రూములు, స్టాండ్ ఫీజు వంటి వేలం పాటలు సైతం అదే రోజు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుత్తి టౌన్‌బ్యాంకు అదనంగా మూడు బ్రాంచ్‌లు ఏర్పాటు

**-బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్**



సమావేశంలో టౌన్‌బ్యాంకు చైర్మన్ జిల్లాన్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త

బ్యాంకు ఖాతాదారులు, వినియోగదారుల సౌకర్యార్థం గుత్తి కోఆపరేటివ్ బ్యాంకు సేవలను మరో మూడు ప్రాంతాల్లో విస్తరిస్తున్నట్లు టౌన్‌బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ప్రస్తుతము బ్యాంకు కార్యకలాపాలు గుత్తి, గుత్తి ఆర్ఎస్, పామిడి, అనంతపురంలో నిర్వహిస్తున్నామని, 222 కోట్ల మేర టర్నోవర్ సాధించామన్నారు. ప్రస్తుతం ఆర్‌బిఐ అనుమతితో నూతనంగా గుంతకల్లు, డోన్, కదిరిలో నూతన బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నామన్నారు. రాయలసీమ వ్యవహారిక భౌగోళిక విస్తీర్ణంలో భాగంగా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో బ్యాంకు బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. బ్యాంకు ఆదాయం 3 కోట్లు వుండగా షేర్ క్యాపిటల్ 6 కోట్లు దాటిందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో బ్యాంకు సిఇఒ మహేశ్వరప్రసాద్, డైరెక్టర్లు మధుసూదన్‌గుప్తా, జక్కా వీరన్న, మహేష్, మహబూబ్‌బాషా, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసుంకులమ్మ దేవస్థానం వద్ద దుకాణాల వేలం

గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని బాట సుంకులమ్మ దేవస్థానం వద్ద దుకాణాల నిర్వహణ నిమిత్తం శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా పది దుకాణాల నిర్వహణ కోసం ఆసక్తిదారులు వేలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి నెలసరి దాదాపు 80 వేల రూపాయల ఆదాయం సమకూరింది. వేలం పాటదారులు మూడు సంవత్సరాల పాటు దుకాణాల నిర్వహణకు హక్కులు పొందుతారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటనాయుడు, గుర్రప్ప, రామకృష్ణ, శ్రీనివాసులు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ, బాల్య వివాహాలపై అవగాహన

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

పట్టణంలోని హంపయ్యకాలనీ, 32వ సచివాలయంలో శుక్రవారం డాక్టర్లు అరుణ, హరితలు లింగ నిర్ధారణ, బాల్యవివాహాలపై విద్యార్థులు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం, టీనేజీ గర్భం వల్ల కలిగే అనర్థాలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఆడ, మగ అన్న తేడా లేకుండా తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పద్మలత, ఏఎన్ఎం విజయలక్ష్మి, సచివాలయం సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక మార్చాలని కమీషనర్‌కు వినతి

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద ముస్లింలకు కేటాయించిన స్మశాన వాటికను ఇతర ప్రాంతానికి మార్చాలని జి.కొట్టాలకు చెందిన రంగనాయకులు, కళ్యాణ్‌లు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌కు వినతిపత్రం అందచేశారు. అక్కడి పరిసర ప్రాంతాల్లో నివాసాలు వుండే వారికి ఇబ్బందికరంగా వుంటుందని వారు పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో చెరువులు కూడా కాలుష్యానికి గురయ్యే ప్రమాదం వుంటుందన్నారు. అధికారులు స్పందించి స్మశాన వాటికను మార్చాలని వారు కోరారు.

## 20 లీటర్లు వచ్చే తాగునీరు 15 లీటర్లే

అగళి, మార్చి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అగళిలో మదర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అక్కడ శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా 18 గ్రామాల సిస్టన్లకు తరలిస్తున్నారు. సిస్టన్లలో 5 రూపాయల కాయిన్ వేస్తే 20 లీటర్ల మంచినీరు రావాలి, కానీ నీటి శాతాన్ని పూర్తిగా తగ్గించి కేవలం 15 లీటర్లు వచ్చే విధంగా సిస్టం మార్చారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలని నిర్ణయించి ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సదరు నీటి ట్యాంకులకు తరలిస్తున్నారు. అయితే 20 లీటర్లు రావాల్సిన నీరు 15-16లీటర్లకే పరిమితం అవుతోందని, దీనిని ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారు మదర్‌ప్లాంట్లు మెయింటెన్ చేసే మిత్ర వారు చొరవ తీసుకుని తక్కువ నీరు రాకుండా 20 లీటర్లు వచ్చే విధంగాచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆరోగ్యశాఖ అధికారి

ధర్మవరం రూరల్ మార్చి 28 ప్రభాతవార్త



ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు రావుల చెరువు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఫిరోజా బేగం శుక్రవారం తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కల రికార్డులను వెరిఫై చేయడం జరిగింది అలాగే వైద్య సిబ్బందికి వేసవికాలంలో వచ్చు వడదెబ్బ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే ల్యాబ్ రికార్డులను వెరిఫై చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే ఇమ్యూనికేషన్, విదిదీ, ళిదిబీ ప్రధానమంత్రి జెన్ ఆరోగ్య యోజన కార్డ్ ల గురించి ఆరా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫిరోజా బేగం మరియు డి ఐ ఓ డాక్టర్ శ్రీనివాసరెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ వో నాగేంద్ర నాయక్ వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మహిళలు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి

**- డిఎంఅండ్ హెచ్ ఓ ఫైరోజ్ బేగం**

బత్తలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



మహిళలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు



రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్వో ఫైరోజ్ బేగం

మహిళలు తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుందని జిల్లా వైద్యాధికారి ఫైరోజ్ బేగం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు గర్భకోశ వ్యాధులు రాకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. దీనిపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో సైతం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఆర్డిటి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్భ కోశ వ్యాధులపై పరీక్షలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ల్యాబ్ ను టీకాల నిర్వహణ, వాటి నిల్వల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టీకాలు సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను సక్రమంగా పరీక్షించి, ఆయుష్మాన్ భారత్ ఐడిలు చేయించాలని వైద్యాధికారికి సూచించారు. అంతకుముందు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు ఆర్డిటి ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి సుచిత్ర డాక్టర్ శిల్పా లతో కలిసి సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కొరకు పిఏపి సీమియర్ పరీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్, డిఐఓ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నాగేంద్రనాయక్, పి.హెచ్.సి వైద్యాధికారి గోవర్ధన్ నాయుడు, సిహెచ్ఓ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మహారాజ్, సూపర్వైజర్ చంద్రశేఖర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర, ఎంఎల్ హెచ్పీలు, పిహెచ్సి సిబ్బంది, మహిళలు హాజరయ్యారు.

## నేడు అమరాపురం డైలీ, వారపు,మటన్ మార్కెట్ల వేలం

అమరాపురం మార్చి 28 ప్రభాతవార్త

అమరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నేడు శనివారం వారపుసంత, డైలీమార్కెట్,జంతువధశాలలవేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామకార్యదర్శి సుధాకర్ తెలిపారు.వేలంపాటలో పాల్గొనువారు 10వేలు దరావత్తుచెల్లించాల్సి వుంటుందన్నారు.వేలంపాటలో పాల్గొనువారు గ్రామపంచాయితికి ఏలాంటి బకాయిలు వుండరాదన్నారు.

## నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవంనకు తరలిరండి

అమరాపురం మార్చి 28 ప్రభాతవార్త

అమరాపురం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు శనివారం ఏర్పాటు చేసినట్లు మండల టిడిపి కన్వీనర్ గణేష్ తెలిపారు.అలాగే ఎన్టీఆర్ విగ్రహం దగ్గర జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు ,మండల తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి మిటీ సభ్యులు, బూత్ , క్లస్టర్ , యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తరలిరావాలన్నారు.

## సర్వేనంబర్ 650లోభూమి కబ్జాచేయడానికే దొంగపట్టాలు సృష్టించారు...!

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)



కమీషనర్ తో మాట్లాడుతున్న సీపీఐనాయకులు

పట్టణంలోని పుట్టపర్తి రహదారి ప్రక్కన గల 650 సర్వేనెంబరులో భూమిని కబ్జా చేయడానికి కొందరు దొంగపట్టాలను సృష్టించారని సీపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగుమధు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐనాయకులు కమిషనర్ ప్రమోద్ కుమార్ ను కలిసి 650లో జరిగని అక్రమాలపై వివరిం చారు.కావున 650 సర్వేనెంబరులో అక్రమాలపై నెల రోజులుగా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. అందులో ప్లాట్లు ఉన్న వారు అంతఅక్రమదారులు అని తెలిసింది.వారికి ఇంటిపన్ను, డోరెనెంబరు ఇచ్చే ముందుగా రెవిన్యూ కార్యాలయంలో విచారిం చిన తరువాతే అనుమతులు ఇవ్వాలని కమిషనర్కు విన్నవించారు.అదేవిదంగా విద్యుత్మీటర్లు ఇవ్వకూడదని ట్రాన్స్కో ఏఈ నాగభూషణకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పటణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు గోవిందరాజు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, తాజుద్దీన్, సురేంద్ర, నాగేంద్ర, శ్రీనివాసులు, దాదాపీర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై డిపిఓ ఆకస్మిక తనిఖీ

సోమందేపల్లి మార్చ్ 28 ప్రభాతవార్త



డియల్ రోడ్డు కాలనీలను డిపిఓ పరిశీలిస్తున్న దృశ్యం



బాలాజీ నగర్‌లో మురుగు కాలువ తొలగించాలని డిపిఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా పంచాయతీరాజ్ అధికారి సమత మండల కేంద్రంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సందర్భంగా పలు కాలనీలలో పర్యటించారు. ఎక్కడికి అక్కడ పేరుకుపోయిన సమస్యలను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకొస్తూ పరిష్కార మార్గాలను సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాలలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం అయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ముఖ్యంగా సానిటేషన్, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, చెత్తాచెదారం మొదలగు వాటిపై అధికారుల పనితీరును ప్రశ్నించారు. వేసవి నీ దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. విధుల్లో అలసత్వంవహిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం నాయకులు పెద్దన్న ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లో నెలకొన్న మురుగుకాలువ సమస్యలు తీర్చాలని డిపిఓకు వినతిపత్రం అందించారు. సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈ ఓఆర్‌డితోపాటు సోమందేపల్లి మేజర్ పంచాయతీ క్మార్యదర్శి రామాంజనేయులు, పలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి అత్యంత బాధాకరం.

**అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటాం**

**టీడీపీ కార్యకర్త రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

కొత్త చెరువు: మార్చి 28 ప్రభాతవార్త.



మృతుడు రాజశేఖర్ కుటుంబ సభ్యులు ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెదేపా నాయకులు

చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధి తో టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలం మరవకుంట పల్లిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజశేఖర్ (27)మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటా హుటిన శుక్రవారం ఆ గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న మృతుని భార్య స్రవంతి ,తల్లి రమణమ్మ సోదరుడు ముత్యాలు ,ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. మృతునికి 5 నెల చిన్నారి ఉండడంతో అక్కడున్న ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించింది. ఇంత చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజశేఖర్ టీడీపీకి ఎనలేని సేవ చేశారని ,ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు రాజశేఖర్ భార్య స్రవంతి కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని టిడిపి మహిళా కార్యకర్త ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న హోటల్ నాయుడు కుమార్తె భాగ్యలక్ష్మినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ఆమె త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. మాజీ మంత్రితో పాటు టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, పట్టణ టిడిపికన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి,నాయుడు, మీర్జాపురం గోపాలరెడ్డి మేనమామ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

అగళి, మార్చి 28 ప్రభాతవార్త

29వ తేది శనివారం ఉదయం 10 గంటలకు మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన అగళి, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తామని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జయప్ప తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ధర్మవరంలోని గుట్టకిందపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ సురేశ్ బాబుతెలిపారు. కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులందరూ 109 మంది ఉద్యోగాలు సాదించారని ఆయనతెలిపారు. వీరందరూ రాయల్ ఎన్ఫీల్డ్, విస్టన్ ఇన్ఫోకామ్, టీ ఈ కన్నెక్టివిటి, టెస్కాం, సస్మోస్ హెచ్ఐటీ టెక్నాలజీ తదతర కంపెనీలలో ఉద్యోగాలు పొందారు. ఇందులో 54 మంది విద్యార్థులు రెండు కంపెనీలలో ఉద్యోగాలు సాదించారన్నారు. వీరికి బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్బాబు శుక్రవారం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి జసింథ్ పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ కార్డులను పంపిణి చేసిన బేగార్లపల్లి రవి



సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న బేగార్లపల్లి రవి

మడకశిర మార్చి:28 ప్రభాతవార్త:

మడకశిర శాసనసభ సభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి గార్ల ఆదేశాల మేరకు తెదేపా మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లిరవి మడకశిర పట్టణంలోని 19,20 వార్డు లలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి మల్లేశ్వర్లు, చిన్న మల్లప్ప, రంగాధమప్ప, భూతరాజు, గోపాల్, మల్ళీ శ్రీనివాసులు, హనుమంత రాయప్ప మరియు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి...!

**రోడ్డెక్కిన వైఎస్ఆర్ కాలనీవాసులు...!**

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)



ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన దృశ్యం

ధర్మవరం పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన ప్రజలు గతపది రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు మండిపడ్డారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ప్రతి రోజు కూలి పనులు చేసుకుంటూ జీవనంసాగించే వాళ్లమని, తాగు నీటికోసం పనులు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇలాగైతే కుటుంబ పోషణ భారమవుతుందని, తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని మహిళలు పేర్కొన్నారు. తాగునీరు సక్రమంగా రావడం లేదని మున్సిపల్ అధికారులకు పలుమార్లు తెలియజేసినప పట్టించుకోలేదని ఆవేదనవ్యక్తంచేశారు. తాగు నీటిసమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని కాలనీ వాసులు మం డిపడ్డారు. విషయంతెలుసుకున్న మున్సిపల్ డీఈ వీరేష్ కుమార్ ధర్నా వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడారు. తంబాపురం, ఆత్మకూరు దగ్గర కరెంటులైన్లు లాగుతుం డటం వల్ల విద్యుత్ సరఫరా లేకపోవడంతో సమస్య తలెత్తిందని రాత్రి 12గంటలైన తాగునీరు వదులుతామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.

# వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఏ.సి.ఎర్రిస్వామి

-నియామక ఉత్తర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఏ.సి.ఎర్రిస్వామి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఉరవకొండ పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వులను వెలువరించింది. ఈ సందర్భంగా ఏ.సి.ఎర్రిస్వామి విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికిగాను పార్టీను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి అందరి సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్బంగా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాకారులకు వాలీబాల్, నెట్ అందించి మాజీ జెడ్పీటీసీ

-గుఱ్ఱం సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



క్రీడాకారులకు వాలీబాల్, నెట్ అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుఱ్ఱం సుధాకర్

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన క్రీడాకారులకు మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుఱ్ఱం సుధాకర్ వాలీవాల్, నెట్‌ను అందజేశారు. ఈ సందర ్భంగా గుఱ్ఱం సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలు కాకుండా ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతతను ఇచ్చే క్రీడలను ఆడాలన్న ఉద్దేశంతో వారికి వాలీబాల్, నెట్‌ను సమకూర్చడం జరిగిందని అన్నారు. ఈ సందర ్భంగా క్రీడాకారులు గుఱ్ఱం సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలపై భారం మోపే చర్యలు ఉపసంహరించుకోవాలి

-వజ్రకరూరు తహశీల్దార్‌కు సీపీఎం నాయకులు వినతి

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

ప్రజలపై విద్యుత్ భారం మోపే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి జి.విరుపాక్షి కోరారు. ఇంధన సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దుచేసి సెకి ఒప్పందాన్ని రద్దు చేసి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం వజ్రకరూరు మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.విరుపాక్షి మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది నెలల్లోనే రెండుసార్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు సర్దుబాటు చార్జీలను తీవ్రంగా విమర్శించిన తెలుగుదేశం, జనసేన నేతలు అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం 5 సంవత్సరాల్లో వేలకోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాన్ని అమలు చేసిందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటుచేయాలని నిర్ణయించిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కమిటీ సభ్యులు చాబాల సుధాకర్, హమాలీ యూనియన్ నాయకులు పెద్దన్న, సుధాకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి

-రైల్వే జోన్ సాధన సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని రైల్వే జోన్ సాధన సమితి అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే జోన్ రావడం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమకు దక్కాల్సిన వాటిని దక్కకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుంటోందని ఆరోపించారు. గుంతకల్లు నుండి విజయవాడ, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరుకు మరిన్ని ప్యాసింజర్ రైళ్లను పెంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు కాశీరావు, గురుశంకర్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికవడం పట్ల హర్షం

అగళి, మార్చి 28 ప్రభాతవార్త



మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన గురుమూర్తి

మడకశిర మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా రొళ్ల మండలం వట్టే తిమ్మన పల్లి గ్రామానికి చెందిన గురుమూర్తి ఎంపికవడం పట్ల మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, సీనియర్ నాయకులు బిల్డర్ రాజన్న, సీనియర్ నాయకులు ఎస్‌వి చలపతి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి జయరామ్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర ్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ.. పార్టీకి గురుమూర్తి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో ఈ పదవి వరించిందని సీనియర్ నాయకులకు ఈ పదవి వచ్చినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

# సుంకం వసూళ్ల టెండర్లు అన్నీ ఆమోదం

-పంచాయతీ అత్యవసర సమావేశంలో తీర్మాణం

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశం దృశ్యం

ఈనెల 26వ తేదీన జరిగిన పంచాయతీ సుంకం వసూళ్ల టెండర్లన్నింటికీ మేజర్ గ్రామ పంచాయతీ ఆమోదం తెలిపింది. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో పంచాయతీ అత్యవసర సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో దినసరి మార్కెట్, బస్టాండు, కసాయి అంగళ్లు, గొర్రెల మేకల మార్కెట్, పాయిఖానా టెండర్లపై చర్చించిన అనంతరం టెండర్లన్నింటినీ ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. టెండర్లు దక్కించుకున్నవారు ఏప్రిల్ 1వ తేదీ నుండి 2026 మార్చి 31 వరకు ఆయా వనరుల నుండి సుంకం వసూళు చేసుకోవచ్చుని కార్యదరి ఎ.గౌస్‌సాహెబ్ ప్రకటించారు.

# నాణ్యతా ప్రమాణాలతో పనులు జరిగేలా చర్యలు తీసుకోండి

-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న బి.మోహన్‌నాయక్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా చర్యలు చేపట్టాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల భవనాలు, తలుపులు, కిటికీలు శిథిలమై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటి మరమ్మతులు చేపట్టిందని అవి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగినపుడే ప్రయోజనం చేకూరుతుందన్నారు.

# పదవ తరగతి పరీక్షకు 31 మంది విద్యార్థులు గైర్హాజరు

-సజావుగా కొనసాగిన బయోలాజికల్ సైన్సు పరీక్ష

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన బయోలాజికల్ సైన్సు పరీక్షకు 31 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. 5 సెంటర్లకుగాను 1,243 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 31 మంది గైర్హాజరుకాగా 1,212 మంది హాజరయ్యారన్నారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 243 మంది విద్యార్థులకుగాను 6 మంది గైర్హాజరుకాగా 237 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 224 మంది విద్యార్థులకుగాను 9 మంది గైర్హాజరుకాగా 215 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 250 మంది విద్యార్థులకుగాను ఇద్దరు గైర్హాజరుకాగా 248 మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 276 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 269 మంది హాజరయ్యారని ఎంఈఓ వివరించారు.

# ముస్లింలకు అన్యాయం జరిగే నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

-గోరంట్లలో నల్ల రిబ్బన్లతో శాంతియుత నిరసన

గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త



మసీదు ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

పట్టణంలోని జమియత్ ఉలమా ఏ హింద్ ఆధ్వర్యంలో అన్ని మసీదుల్లో శుక్రవారం నమాజు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డ్ అమెండ్మెంట్ బిల్లు ముస్లిం సమాజానికి చాలా అన్యాయం చేకూర్చేలా వున్న ఈ నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ గోరంట్ల పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు కుడి చేతికి నల్ల రిబ్బన్లను కట్టుకొని వక్ఫ్‌బోర్డ్ అమెండ్మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ పెద్దలు, జమియత్ ఉలమా సభ్యులు, మతపెద్దలు, యువకులు, గోరంట్ల ముస్లింలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఆయన సేవలు ప్రశంసనీయం

గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త



పదవీ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న దృశ్యం

తన ఉద్యోగ నిర్వహణలో ఆయన బాధ్యతాయుతంగా తన విధులు నిర్వహించారని వక్తలు పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిటీలో మెప్మా విభాగంలో సిఎంఎంగా పదవీ విరమణ పొందిన శ్రీనివాసరెడ్డిని శాలువాలు పూలమాలవులతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కమీషనర్ జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, సిఒ చంద్రశేఖర్, సురేఖ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గేట్స్‌లో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం

గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త

గుత్తి గేట్స్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం వారు ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ వరకు “ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పొటానిక్స్” అనే అంశంపై జాతీయస్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఎన్ఐటి వరంగల్, ట్రిపుల్ ఐటి డిఎం కర్నూలు వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి, ఐఐటికి చెందిన ప్రొఫెసర్లు వక్తలుగా పాల్గొన్నారు. వీరు క్వాంటం ఆప్టిక్స్, పొటానిక్స్, సెన్సార్స్, 5జి, 6జి తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు, గేట్స్ కళాశాల వేదికగా 10 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ హరిప్రియ, కోఆర్డినేటర్ ట్రిపుల్ ఐటీ డిఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాండియరాజన్, సహాయక నిర్వాహకులు శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

అగళి, మార్చి 28 ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు ఆదర్శ పాఠశాల దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ పాఠశాల ప్రత్యేకత 100 శాతం ఇంగ్లీష్ మీడియం, అడ్మిషన్ ఫీజు లేదని తల్లికి వందనం పథకం వర్తింపు ఖాయమని ప్రతి రోజు నాణ్యమైన భోజనం, వారానికి ఐదు కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీలు, రాగి జావ, 3 జతల యూనిఫాం, టెక్స్ట్‌బుక్కులు ఉచితం, విశాలమైన గదులు, ఆట స్థలం, ప్రతిరోజు వ్యాయామం, ఆటలు, పరిశుభ్రమైన టాయిలెట్లు ఉన్నాయని పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. నెలకోసారి విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు ప్రతి సంవత్సరం ఫోలిక్, ఐరన్ మాత్రలు, ఆల్ బెండజోల్ మాత్రల పంపిణీ, 100 శాతం ట్రైన్డ్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఈ నెల 31 అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూ పంపిణీ చేయాలి

ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



వజ్రకరూరులోని బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం భూమి పంపిణీ చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు. శుక్రవారం వజ్రకరూరు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాకే హరి మాట్లాడుతూ భూమిలేని ప్రతి దళిత, గిరిజన కుటుంబానికి 3 ఎకరాలు చొప్పున తక్షణం భూ పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటికీ అక్రమంగా వందల ఎకరాలు ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజనులు మాత్రం పేదరికంలో మగ్గిపోతూ సెంటు భూమి లేక రైతు కూలీలుగా జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మాత్రం విడతల వారిగా భూ పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఆరకొరగా ఎస్సీ, ఎస్టీలకు కొండ,గుట్టలను కట్టబెట్టి చేతులు దులుపుకున్నారని బలవంతులు, ధనవంతులేమో సాగుకు యోగ్యమైనా భూములకు పట్టాలు పొందారున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఎస్సీ, ఎస్టీలకు కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను అమలుపరిచి మాట నిలబెట్టుకోవాలని లేకుంటే పోరాటాలతో తగిన బుద్ధి చెబుతామన్నారు. భూమి కొనుగోలు పథకాన్ని ప్రవేశపెట్టి దళిత, గిరిజనులకు భూములు కేటాయించి భూ అభివృద్ధి పనులను ప్రభుత్వమే బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 8 లక్షలకు పైగా ఎస్సీ, ఎస్టీల భూములు దౌర్జన్యంగా కబ్జా చేశారని వీటిపై ఏళ్లగా పోరాటాలు చేస్తున్నా అధికారులు, నాయకులు భూసమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. చివరకు దళిత గిరిజనుల స్మశాన వాటికలను సైతం వదిలిపెట్టకుండా కబ్జాలు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. దుర్వినియోగమై అక్రమార్కుల చేతుల్లో ఉన్న దళిత, గిరిజనుల భూములు కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమాన్. ఏసన్న. జేఏసీ నాయకులు చాబాల సురేష్ బాబు. గుడిసె రవీంద్ర. సుధాకర్, దావీదు, కడమలకుంట సుంకన్న. రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, చంద్ర, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి...!

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)



తహసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న ఏపి మాల మహానాడు నాయకులు

ధర్మవరం మండలం ఏలుకుంట్ల గ్రామంలో స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని శుక్రవారం ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో తాహశీల్దార్ నటరాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ స్పందించి ఏలుకుంట్ల గ్రామంలో సర్వేనెంబర్ 94 లో 86 సెంట్లు పోరంబోకు స్థలం గుర్తించడం జరిగిందని ఏలుకుంట్ల గ్రామానికి చెందిన మాల కులస్తులు స్మశాన వాటిక గా ఉపయోగించుకుంటున్నారని అయితే గత కొంతకాలంగా అదే భూమికి ఆనుకొని ఉన్న అగ్రకులానికి చెందిన అమర నారాయణ, రామానాయుడులు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని మాల కులస్తులు ఎవరైనా చనిపోతే అక్కడ పూడ్చకుండా అడ్డుకుంటున్నారని ఈ విషయమై గతంలో కలెక్టర్ గారికి, ఆర్డిఓ గారికి, తహసిల్దార్ గారికి వినతి పత్రాలు అందించడం జరిగిందని ఇందుకు స్పందించిన అధికారులు మార్చి 28వ తారీఖున తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించడం జరిగిందని వారి సూచన మేరకే ఈరోజు తాహశీల్దార్ నటరాజును కలవడం జరిగిందని ఏపీ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూటూరు మహేంద్ర తెలిపారు. ఈ విషయంపై తాహశీల్దార్ స్పందించి ఉగాది పండుగ తర్వాత తానే ఆ గ్రామానికి చేరుకుని భూమిని సర్వే చేయించి స్మశాన వాటిక స్థలాన్ని కంచె వేయించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చినట్టు మాల మహానాడు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలుకుంట్ల గ్రామస్తులు బిర్రు ప్రకాష్ బిర్రు పుష్పరాజ్ కుల్లాయప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు దృవ పత్రాలను మెప్మాసిబ్బందికి అందజేత

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)

మహిళా సంఘాల ఉత్పత్తులను వావ్ జెనీ అనే యాప్ ద్వారా సెల్ఫోన్లో లక్ష్యాలను మించి విక్రయించిన సందర్భంగా గిన్నిస్బుక్ ధర్మవరం మున్సిపల్కార్యాలయ మెప్మా సిబ్బందికి దక్కింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అనంతపురం మెప్మా కార్యాలయం నుంచి వచ్చిన అవార్డు దృవపత్రాలను కమిషనర్ శుక్రవారం ధర్మవరం మెప్మాసిబ్బందికి అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ... ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భం గా ఒక్కరోజే ఆన్లైన్ ద్వారా రెండు లక్షలకుపైగా విక్రయాలు చేసినందుకు ఈ అవార్డులు దక్కాయన్నారు. మెప్మా పరిధిలో 2458 సంఘాలుండగా 1000 మంది సభ్యులు తమ ఉత్పత్తులను విక్రయించారన్నారు.



అవార్డు దృవ పత్రాలను మెప్మాసిబ్బందికి అందజేస్తున్న కమీషపర్ ప్రమోద్ కుమార్

# పారిశుధ్య కార్మికులకు శిక్షణా తరగతులు

గుడిబండ మార్చి 28 ప్రభాతవార్త



శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని చెత్త సంపద తయారీ కేంద్రంలో గుడిబండ, రొళ్ళ, అగళి మండలాలకు చెందిన ఈఓఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులకు వర్మీకంపోస్ట్ తయారీ విధానంపై జిల్లా రిసోర్స్ పర్సన్ సౌజన్య శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాలలో చెత్త స్వీకరణ, తరలింపు, తడి పొడి చెత్తను వేరు చేయడం, వానపాముల పెంపకం వంటి అంశాలపై పారిశుధ్య కార్మికులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అలాగే తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణా తరగతులను డిఎల్పిఓ శివనారాయణ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ఈవోఆర్డి లు నాగరాజు నాయక్, బాబురావు, పద్మ, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయానికి రూ.1లక్ష విరాళం అందించిన దాత...!

ధర్మవరం,మార్చి 28(ప్రభాతవార్త)

పట్టణంలోని కేశవనగర్ లో నూతనంగానిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయానికి 16వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కేతాలోకేశ్ రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. శుక్రవారం గురుస్వామి విజయ్ కుమార్ కు కౌన్సిలర్ కేతాలోకేశ్ రూ.1లక్ష నగదును అందజేశారు. అయ్యప్పస్వామి విగ్రహం పూత కార్యక్రమంలో భాగంగా వెండి, బంగారు కూడా కేతాలోకేశ్ అందజేసినట్టు అయ్యప్ప గురుస్వామి తెలిపారు.

# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు.... సీఐ

కణేకల్లు, మార్చి 28 ప్రభాతవార్త:

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న ఈ నిమిత్తంలో ఎవరైనా సరే బెట్టింగ్లకు పాల్పడిన వారిపైన కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధులు మాట్లాడుతూ కణేకల్లు మండల వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న వారిపైన పోలీసు వారు ప్రత్యేకంగా నిఘా పెడుతున్నదని తెలిపారు. గతంలో బెట్టింగులకు పాల్పడిన వారి వివరాలను సేకరిస్తున్నామని అలాగే ఆన్లైన్‌ద్వారా బెట్టింగ్లకుపాల్పడిన పలుచోట్లగుంపులు గుంపులుగా కూర్చుని ఉన్న గుంపులుగా నిలబడి సెల్లు చూస్తూ గట్టిగా శబ్దాలు చేస్తూ క్రికెట్ పైన బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ పెద్దలు కానీ క్రికెట్ బెట్టింగులు అడుతున్నారని తెలిసినా లేదా సమాచారం విన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా క్రికెట్ బ్యాటింగ్లో డబ్బులు పోగొట్టుకొని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు ఈ విషయం గుర్తించాలని, ఇది తప్పు అని వారికి తెలిసేలా హెచ్చరించాలని పెద్దలు, ఒకవేళ క్రికెట్ బెట్టింగ్లు నిర్వహిస్తున్న వారి సమాచారం పోలీసులకు ఇచ్చిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎవరైనా ఫోన్ చేయడలచిన వారు ఈ ఫోన్ నెంబర్లకు 100/112మరియు కణేకల్లు పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించవలసినదిగా సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధులు తెలిపారు.

# అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

అగళి, మార్చి 28 ప్రభాతవార్త

మండలపరిధిలోని మధూడి గ్రామంలో కర్ణాటక మద్యం అమ్ముతున్న గోవిందప్ప అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి రాజా విస్కీ మద్యాని్న స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. మద్యాన్ని సీజ్ చేసి అరెస్టు చేసి కేసు నమోదుచేసినట్లుతెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. .మండలంలో అక్రమ మద ్యం, ఇసుక ర వాణా, పేకాట జూదం, ఆన్‌లైన్ బెట్టింగ్, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరినీ ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

# ఎన్నికైన నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్



నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ బి లక్ష్మిదేవి

కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 28 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామం నూతన మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గా బి లక్ష్మిదేవి ఎన్నికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి నన్ను గుర్తించి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలి

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన తొట్ల గంగాధర్

పుట్టపర్తి( కల్చరల్), మార్చి 28, ప్రభాతవార్త



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న తొట్ల గంగాధర్

ప్రతి వ్యక్తి లోనూ ఆధ్యాత్మిక వచ్చిన ఉండాలని, నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరుల ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని తొట్లగంగాధర్ శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులకు సత్యసాయి భక్తుడైన తొట్ల గంగాధర్ ఇఫ్తార్ విందును అందజేశారు. స్థానిక ఎనుములపల్లి బైపాస్ నందు కల అబ్దుల్ కలాం షాదీ మహల్‌లో ఇఫ్తార్‌వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా తొట్లగంగాధర్ మాట్లాడుతూ భగవాన్‌సత్యసాయిబాబా స్ఫూర్తితో ఇతోదికంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగమే ఇఫ్తార్ వేడుకలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్‌మాసంలో కఠోరఉపాసదీక్షలు చేయుముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ తో పాటు ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, అబ్దుల్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి...

**ధర్మవరం రూరల్ మార్చి 28 ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలని ఏడి ఈ లక్ష్మీనరసింహారెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ,సిపిఎం పార్టీనాయకులు శుక్రవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు భారంగా మారిన పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీను అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ట్రూ ఆఫ్ చార్జీలను, సర్దుబాటు చార్జీలను, స్మార్ట్ మీటర్లను సెఖి ఒప్పందాన్ని, టైంఅప్‌డే సిస్టం రద్దు చేస్తామని రాబోయే ఐదు సంవత్సరాలలో విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకిరాగానే ప్రజలపై 15,485 కోట్ల భారాన్ని మోపారని కార్మికులకు, ప్రజలకు, రైతులకు నష్టంకలిగించే విద్యుత్ విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జేవిరమణమారుతి, ఎస్‌హెచ్ భాష, అయూబ్ ఖాన్, ఆదినారాయణ, హైదరవలి, వెంకటస్వామి, గుంపుహరి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

